Civil Services (Main)
Examination, 2026

KVMS-D-TLG

# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / (LITERATURE)

| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **250** |
| --- | --- |
| *Time Allowed : **Three** Hours* | *Maximum Marks : **250*** |

---

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1. ఈ క్రింది ఐదు పద్యాలకు సూచించిన విధంగా 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) ఈ కింది పద్యంలోని వస్తువు ఆధారంగా నైతిక విలువలను విశ్లేషించండి : *10*

విమల యశోనిధీ పురుష వృత్త మెఱుంగుచునుండుఁ జూవెవే
దములును బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహాపదా
ర్థము లివి యుండగా నరుఁడు దక్కొన నేర్చునె తన్నుమ్రుచ్చిలన్.

(b) ఈ కింది పద్యంలోని ధ్వని గర్భిత శబ్ద వాక్య ప్రయోగాలను వివరించండి : *10*

వచ్చినవాడు ఫల్గునుఁడవశ్యము గెల్తు మనంగరాదురా
లచ్చికినై పెనంగిన బలంబులు రెండును గెల్వనేర్చునే ?
హెచ్చగుఁ గుందగుందొడరుటెల్ల విధంబుల కోర్చుటట్లుగా
కిచ్చఁ దలంచి యొక్కమెయి నిత్తఱిఁ బొందగుచేఁతయుందగున్.

(c) ఈ కింది పద్యంలోని గుణనిధి తల్లి మనోవేదనను చిత్రీకరించండి : *10*

విడువక నీవు పట్టణము వీధుల వీధుల వెఱ్ఱివాడవై
చెడుగులఁ గూడి ధౌర్త్యములు సేయ మహీరమణుండెఱింగెనే
విడుచును సోమయాజి మనువృత్తులు చేకొనునెల్ల భంగులన్
జెడుదుము నీకతంబుననుఁ జీరయుఁగూడును లేక ? పుత్త్రకా !

(d) ఈ క్రింది పద్యంలోని పదప్రయోగ వైచిత్రిని తెల్పండి : 10

ధళ ధళ మెఱపులు మెఱయఁగఁ
బెళ పెళ నుఱుముచుఁ బెరిల్లు పెరిలునఁ బిడుగుల్
నలుగడఁ బడ బెడిదపుధా
రలుగలబలువాన జలధరంబులు గురిసెన్.

(e) కింది పద్యంలోని అలంకార వైశిష్ట్యాన్ని వివరించండి : 10

ఇన వంశోద్భవుడైన రాఘవుడు, భూమీశాత్మజల్ వేడ్కతోఁ
దను వీక్షింప, మునీశ్వరుండలరఁ, గోదండంబు చేనంది, చి
వ్వను మోపెట్టి, గుణంబు పట్టి, పటు బాహాశక్తితోఁ దీసినన్,
దునిఁగెన్ జాపము భూరి ఘోషమున, వార్ధుల్ మ్రోయుచందంబునన్.

**Q2. కింది ప్రశ్నల్లో రెండింటికి వ్యాసరూపంలోను, మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానాలు రాయండి :**

(a) "దుష్యంతుడు-శకుంతల కథ నేటి తరానికి మేలుకొలుపు" వివరించండి. 20

(b) తిక్కన కవిత్వంలో ధర్మం, న్యాయం, రాజనీతి భావజాలాన్ని నేటి పరిస్థితితో సమన్వయించండి. 20

(c) శతక లక్షణాలను 'ఆంధ్ర నాయక శతకం'తో అన్వయించండి. 10

**Q3.** కింది ప్రశ్నల్లో మొదటి రెండింటికి వ్యాసరూపంలోను, మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానాలు రాయండి :

(a) 'గుణనిధి కథ' నేటి సమాజానికిచ్చే సందేశమేమి ? 20

(b) శాలీనుడితో సుగాత్రి తన దాంపత్యాన్ని సరిదిద్దుకున్న తీరు నేటి తరానికి ఎలా ఆవశ్యకమో తెల్పండి. 20

(c) 'అవతారిక' ఆధారంగా తెలుగు కవిత్వం గురించి మొల్ల వెలువరించిన అభిప్రాయాలను తెల్పండి. 10

**Q4.** కింది ప్రశ్నల్లో మొదటి రెండింటికి వ్యాసరూపంలోను, మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానాలు రాయండి :

(a) "ఆంధ్ర నాయక శతకం" లోని పౌరాణికాంశాలను వివరించండి. 20

(b) 'దుష్యంత చరిత్ర' ఆధారంగా నన్నయ కవితా రీతులను వివరించండి. 20

(c) 'శ్రీకృష్ణరాయబారము' ఆధారంగా కృష్ణుని దౌత్యవిధానాలను నేటి అంతర్జాతీయ రాజకీయాలతో అన్వయించండి. 10

## SECTION B

**Q5.** **ఈ కింది ఐదు ప్రశ్నలకు సూచించిన విధంగా** 150 **పదాలకు మించకుండా సమాధానం రాయండి :** ***10×5=50***

(a) విశ్వనాథ సత్యనారాయణ తెలెగు తల్లులు తమ పిల్లలకు శౌర్యరసాన్ని ఉగ్గు పాలతో రంగరించి పోసిన తీరును వివరించండి : *10*

వేఁగి రాజ్యపు పల్లె వీధుల చెడుగుళ్ల
రిపులఁ గవ్వించు నేరుపులు తెలిసి
ఎగురు గోడీబిళ్ల సొగసుల్లో రిపుశిర
స్సుల బంతులాడు శిక్షలకు డాసి
చెట్టాడి యుప్పు తెచ్చిన నాడె శాత్రవ
వ్యూహముల్ పగిలించి నొఱపు గఱచి
కోతి కొమ్మచ్చిలో కోటగోడల కెగఁ
బ్రాకి లంఘించు చంక్రమణ మెఱిఁగి
తెనుఁగు లంతప్డె యవి నేర్చుకొనియయుందు
రెన్నగాఁ దెల్గుతల్లులు మున్ను శౌర్య
రస మొడిచి యుగ్గుబాలతో రంగరించి
బొడ్డుకోయని కూనకే పోయుదురట

(b) ఈ క్రింది గేయంలోని ప్రకృతి స్వభావాన్ని తెల్పి, వాటి సంరక్షణకై మన బాధ్యతలేమిటో వివరించండి : *10*

సౌరభములేల చిమ్ము పుష్పవ్రజంబు ?
చంద్రికలనేల వెదజల్లు చందమామ ?
ఏల సలిలంబుపారు ? గాడ్పేల విసరు ?
ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను ?
మావిగున్న కొమ్మను మధుమాసవేళ
పల్లవము మెక్కి కోయిల పాడుటేల ?
పరుల తనియించుటకొ ? తన బాగు కొరకొ ?
గాన మొనరింపక బ్రతుకు గడవ బోకొ ?

(c) ఈ గేయం ద్వారా శ్రీశ్రీ యువత సోమరితనాన్ని పటాపంచలు చేసిన తీరును తెల్పండి : 10

పదండి ముందుకు !
పదండి త్రోసుకు !
పోదాం, పోదాం, పైపైకి !
ఎముకలు క్రుళ్ళిన,
వయస్సు మళ్ళిన
సోమరులారా ! చావండి !
నెత్తురు మండే,
శక్తులు నిండే,
సైనికులారా ! రారండి !

(d) ఈ పద్యంలో జాషువా లోకం పోకడను గూర్చి వాపోయిన విధానాన్ని విశదీకరించండి : 10

ప్రతిమల పెండ్లిసేయుటకు వందలు వేలు వ్యయించుగాని దుః
ఖిత మతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్పదీ భరతమేదిని ముప్పది మూడు కోట్లదే
వత లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తు లాఱునే

(e) రాణి, లకుమతో తన ఆర్ద్రతను వెల్లడించిన విధం నేటి యువతకు సందేశాత్మకం ఎలానో వివరించండి : 10

నిన్ను రాయలు కన్నులందున
నిల్పినందుకు పరితపించను
కాని దేశమ్మును తృణమ్మటు
కాల ద్రోయుట ఎట్లు సైతును ?
దేశ మొక దెస నీవు ఒక దెస
తేల్చుకొను మెయ్యది ఘనమ్మో
వ్యక్తి సంఘములందు ఎయ్యది
ప్రథమ గణ్యమొ చెప్పవమ్మా !

**Q6.** **మొదటి రెండు ప్రశ్నాలకు వ్యాసరూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానం రాయండి :**

(a) "గురజాడ కథలు ఆధునిక సమాజ సంస్కరణకు పునాదులు" వివరించండి. *20*

(b) 'అల్పజీవి' కథానాయకుడి పాత్ర ద్వారా యువత నేర్చుకోదగ్గ అంశాలేమిటి ? *20*

(c) 'మహా ప్రస్థానం' యువ చైతన్యానికి మార్గదర్శి ఎట్లో విపులీకరించండి. *10*

**Q7.** **మొదటి రెండు ప్రశ్నాలకు వ్యాసరూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానం రాయండి :**

(a) 'శారద లేఖలు' సంఘచైతన్యానికి, ఆధునిక సమాజానికి ఏవిధంగా పునాదులు వేశాయో విశ్లేషించండి. *20*

(b) 'ఆంధ్ర ప్రశస్తి' లోని చారిత్రక, సాంస్కృతికాంశాలను వివరించండి. *20*

(c) 'గబ్బిలం' లోని జాషువా ఆవేదనను వ్యక్తీకరించండి. *10*

**Q8.** **మొదటి రెండు ప్రశ్నాలకు వ్యాసరూపంలోను, మూడవ ప్రశ్నకు సంక్షిప్తంగాను సమాధానం రాయండి :**

(a) కుటుంబ, ఉద్యోగ సమతౌల్యాన్ని సాధించడంలో 'ఎన్.జి.ఒ.' నాటకం ఇచ్చే సందేశం ఏమిటి ? *20*

(b) 'కర్పూర వసంత రాయలు' 'భావుకతకు ప్రతీక' విశ్లేషించండి. *20*

(c) 'కృష్ణపక్షం' లోని కాల్పనిక కవితా తత్వాన్ని (Romanticism) వివరించండి. *10*